# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | HYDERABAD | పేజీలు : 16

FRIDAY, OCTOBER 13, 2023 | | PAGES


## ఓఆర్ఆర్‌లో.. 21వ ఇంటర్‌చేంజ్

మల్లంపేట ఇంటర్‌చేంజ్ ప్రారంభం

వాహనాల రాకపోకలు షురూ

3



## ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

10



## రామ రామ రామ ఉయ్యాలో... రంగధాముని చెరువు ఉయ్యాలో..

### కూకట్‌పల్లిలో వైభవంగా బతుకమ్మ సంబురాలు

**కూకట్‌పల్లిలో** బతుకమ్మ సంబురాలు ముందుగానే ప్రారంభమయ్యాయి. ఆనవాయి తీగా అమావాస్యకు ఒక రోజు ముందు ఇక్కడ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రారంభం కావాల్సి ఉండగా, శుక్రవారం నాడు పసుపు, కుంకుమ బయటకి వెళ్లకూడదనే ఆచారాన్ని గౌరవిస్తూ గురువారమే ప్రారంభించారు. హను మాన్ దేవాలయంతో పాటు పలు చౌరస్తాలలో ఆడపడుచులు ఆటపాటలతో సందడి చేశారు. రంగధాముని చెరువులో బతుకమ్మలను నిమ జ్జనం చేసి ప్రసాదాలు స్వీకరించారు.

**- కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 12**





మేడ్చల్‌లో 18న జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు

## టాప్‌గేర్‌లో కారు

అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైన వేళ.. అధికార పార్టీ కారు టాప్‌గేరులో దూసుకుపోతున్నది. ఈ నెల 15న సీఎం కేసీఆర్ అభ్యర్థులకు బీఫాంలు అందజేయనుండగా, 16న గ్రేటర్ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, పార్టీ ముఖ్య నేత లకు 45 రోజుల ప్రణాళికలకు సంబంధించిన బాధ్యతలు అప్ప గిస్తారు. అంతేకాకుండా 17 నుంచి అభ్యర్థులు పాదయాత్రలతో ప్రజల్లోకి వెళ్లి సర్కారు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించ నున్నారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థు లకు నియోజకవర్గంలో రోజు రోజుకు మద్దతు పెరుగుతుండగా, గులాబీ పార్టీలోకి జోరుగా చేరికలు సాగుతున్నాయి. కుల సంఘాల నుంచి మొదలుకుని కాలనీ సంఘాల వరకు అందరూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని, పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలు పించుకుంటామని ముక్తకంఠంతో తెలుపుతున్నారు.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)**

- 15న అభ్యర్థులకు బీఫాంల అందజేత
- 16న గ్రేటర్ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- 17 నుంచి నియోజకవర్గంలో అభ్యర్థుల పాదయాత్రలు
- అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతు.. జోరుగా చేరికలు
- భారీ మెజార్టీ లక్ష్యంగా సరికొత్త వ్యూహాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..




మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతు తెలుపుతున్న అమీర్‌పేట సిఖ్ కమిటీ, వయోధికుల సంఘాల సభ్యులు

## బీఆర్ఎస్ సెంచరీ.. సర్కారు ఖాయం

- కాంగ్రెస్, బీజేపీలు సింగిల్ డిజిట్‌కే పరిమితం
- మేడ్చల్‌లో 18న ముఖ్యమంత్రి కేసీఆర్ సభ
- 60 వేల పైచిలుకు మందితో జనసమీకరణ
- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి సభాస్థలి పరిశీలన

12




కంటోన్మెంట్ ఆరో వార్డులోని జూపిటర్ కాలనీలో కాలనీవాసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్ తదితరులు

